


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 26 మే 2025 పేజీలు 8

## సజావుగా ముగిసిన గ్రామ పరిపాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్ష

**- వనపర్తి జిల్లా కలెక్టర్ :ఆదర్శ్ సురభి**



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఆదివారం వనపర్తి జిల్లాలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామ పరిపాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్ష సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రకటించారు. పరీక్షకు మొత్తం 97 మంది వి.ఆర్. ఒ/ వి ఆర్. ఎ లు దరఖాస్తు చేసుకోగా (90) మంది అభ్యర్థులు హాజరయ్యారు. (07)గురు గైర్హాజరయ్యారు. రెవెన్యూ గ్రామ పరిపాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్ష సరళిని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పర్యవేక్షించారు. పరీక్ష జవాబు పత్రాలను స్పెషల్ మెసెంజర్ ద్వారా ఎస్కార్ట్ తో పాటు హైదరాబాద్, జె.ఎన్.టి.యు విశ్వవిద్యాలయంకు చేరవేయాలని లైజన్ అధికారి భాను ప్రసాద్ ను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గురురాజ్, తాశీల్దార్ రమేష్ రెడ్డి, అర్.ఐ మధు, అబ్జర్వర్ సుధీర్ రెడ్డి పరీక్ష సజావుగా నిర్వహించడంలో పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలంలోని గట్టు తుమ్మెన్ గ్రామంలోనూతనంగా ఏర్పాటు కానున్న 33/11 కెవి సబ్ స్టేషన్ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలోని గట్టు తుమ్మెన్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న శంకుస్థాపన పనులు, సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,విద్యుత్ శాఖల అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పలు విద్యుత్ సబ్ స్టేషన్ల పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయనున్నారని 132/33 కేవీ,33/11కేవీ సబ్ స్టేషన్ పనుల ప్రారంభానికి బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామంలో ప్రాంగణంలో శిలాఫలకాలనుఆవిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉదయం 9 గంటలకు హైదరాబాద్ లోని బేగంపేట ప్రజా భవన్ నుంచి రోడ్డు మార్గాన బయల్దేరి 11 గంటలకు అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గ్రామానికి చేరుకుంటారని అక్కడే ఏర్పాటు చేసిన ప్రాంగణంలో రూ.25.00 కోట్లతో పోల్కంపల్లి లో ,రూ.1.82 కోట్లతో బొమ్మనపల్లి లో, రూ.1. 73 కోట్లతో పదరలా నిర్మించనున్న నూతన 33/11 కేవీ సబ్ స్టేషన్ల శిలాఫలకాలనుఆవిష్కరిస్తారు. రూ.2.24 కోట్లతో లింగాల మండలం భాకారంలో, రూ.2.54 కోట్ల అంచనా తో గట్టు తుమ్మెన్ గ్రామంలో, రూ.2.49 కోట్ల అంచనాతో ఉప్పునుంతల మండలం కంసాన్ పల్లి లో, రూ.2.74 కోట్ల అంచనా తో వంగూరు మండలం ఉల్పర గ్రామంలో, రూ.1.99 కోట్ల అంచనా తో అచ్చంపేట మండలం సింగారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కె.వి సబ్ స్టేషన్ ల పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఉదయం 12 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్లో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు రంగారెడ్డి జిల్లాకు వెళ్తారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు సలహాలను అందజేశారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేయాలని ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట రెవెన్యూ, విద్యుత్తు, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ఉన్నారు.

## విజన్ 2047 తో మహబూబ్ నగర్ అభివృద్ధికి ప్రణాళికలు:

- మహబూబ్ నగర్, బూత్పూర్, జడ్చర్ల తో కలిపి అద్భుతమైన నగరం
- భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి ప్రణాళికలు
- టి యు ఐ డి ఎఫ్ ద్వారా మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు 220.94 కోట్లు
- ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి




**పాలమూరు మేజర్ న్యూస్:** విజన్ 2047 తో మహబూబ్ నగర్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో మన మహబూబ్ నగర్ చరిత్రలో ఓ సువర్ణ అధ్యాయం గా రూపుదిద్దుకోనుందన్నారు. మహబూబ్ నగర్ అభివృద్ధి కి విజన్ 2047 లక్ష్యం తో నిర్దిష్టమైన ప్రణాళిక లతో ముందుకు వెళ్ళనున్నామన్నారు. కీలకమైన సమస్యలను గుర్తించామని, నెక్స్ట్ లేవల్ కు మహబూబ్ నగర్ ను తీసుకుపోవడానికి అన్నివిధాలా సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్య ప్రధానంగా ఉందని, నగరంలో ట్రాఫిక్ ఇబ్బడి ముబ్బడిగా పెరిగినందున మరో బైపాస్ రోడ్డు అవసరం ఉందని కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ కి వివరించామన్నారు.వచ్చే ఆర్థిక సంవత్సరంలో మనకు బైపాస్ రోడ్డు మంజూరు అవుతుందన్నారు. టి యు ఐ డి ఎఫ్ ద్వారా మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ కార్పోరేషన్ పరిధి లోని నీటి సరఫరా అభివృద్ధి కోసం 220.94 కోట్ల రూపాయలను విడుదల మంజూరు అయ్యాయన్నారు. మహబూబ్నగర్ కు ఏకైక వనరులు మానవ వనరులని, సరిగ్గా ఉపయోగించుకొంటే అభివృద్ధి సాధించవచ్చన్నారు. భవిష్యత్తు లో బూత్పూర్, జడ్చర్ల, మహబూబ్ నగర్ తో కలిసిన ట్రైసిటి తో అద్భుత మహా నగరంగా మారుతుందన్నారు. 2047 వరకు 5 లక్షల వరకు జనాభా పెరుగవచ్చని ,అప్పటి అవసరాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ చేపట్టుతున్నట్లు చెప్పారు. మహబూబ్నగర్ కు ఊహించని విధంగా ప్రాజెక్ట్ లు వస్తున్నాయని,ఐఐటి కళాశాల ఒకటని చెప్పారు. 269 కోట్ల అమృత్ పథకం గత ప్రభుత్వం హయాంలో మూలన పడి పోయిందని, దానిని కదిలించి అమృత్ పథకాన్ని తెప్పించామన్నారు.2047 నాటికి ప్రజలకు ఉన్న అవసరాలకు అనుగుణంగా నీటి అవసరాలు తీర్చడానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. మయూరి ఇకో పార్క్ అభివృద్ధి చేస్తామని, త్వరలో పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రానికి శంకుస్థాపన చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, సిజె బెనహర్, టంకర కృష్ణయ్య యాదవ్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే కేంద్రం లక్ష్యం

**- హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎంపి అరుణ**



**ధన్వాడ మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్దే కేంద్ర ప్రభుత్వం లక్ష్యమని పాలమూరు ఎంపి డి కే అరుణ అన్నారు. ఆది వారం దన్వాడ మండలం కొండాపూ ర్ లో 2లక్షల50 వేల ఎంపీ నిధులతో మంజూరు అయిన హైనాస్ట్ లైట్లను అరుణ మ్మ ప్రారంబించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామానికివెలుగులు, రోడ్లు, పేదలకు ప్రధాని ఆవాస్ యోజన ఇల్లు మంజూరు చేస్తున్నదని అన్నారు. ప్రతి గ్రామంలో 2.50లక్షల ఎంపీ ల్యాడ్స్‌తో గ్రామంలో నూతనంగా ఎల్ఈడీ హైమ్యాక్స్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎంపీకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజి,కే. రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
26 మే 2025

## శిలాఫలకాలకే పరిమితమైన ప్రభుత్వం
## అభివృద్ధి పనులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం
## హామీలను తక్షణమే అమలు చేయాలి
## బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య.



**అమరచింత, మేజర్ న్యూస్:** అభివృద్ధి పనులను అమలు చేస్తామని విస్మరించి శిలాఫలకాలకే పరిమితమైందని బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య రాష్ట్ర ప్రభుత్వంపై దుయ్యబట్టారు. ఆదివారం అమరచింత మండల పరిధిలోని మిట్ట నందిమల్ల, ఈర్లదిన్నె, చింతరెడ్డిపల్లి, చంద్రగట్టు, ధర్మపూర్ లలో రోడ్లను బిజెపి ఆధ్వర్యంలో పరిశీలించాలి. ఈ సందర్భంగా మంగ లావణ్య మాట్లాడుతూ ధర్మాపూర్, నందిమల్ల, మిగతా గ్రామాలకు బీటీ రోడ్డులు మంజూరు జరిగిందని శిలాఫలకాలను వేసి ఇప్పటివరకు కూడా రోడ్ల పనులను చేపట్టడం లేదని ఆరోపించారు. మస్తీపూర్ గ్రామం లో సిసి రోడ్డు నిర్మాణం భూమి పూజ స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేసి ఇప్పటివరకు కూడా ఆ పనులను చేపట్టకపోవడం శోచనీయమని ఈమె విమర్శించారు. అభివృద్ధి పనులను చేయించడంలో ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి లేదని లావణ్య ఆరోపించారు. తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున మండల పరిధిలో ఆందోళన కార్యక్రమం చేపట్టిద్దామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు హరీష్, భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యుగమానోత్సవం వాల్ పోస్టర్ విడుదల



**నారాయణపేట్ టౌన్ మేజర్ న్యూస్:** మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్న శ్రీ ఆది జగద్గురు పంచాచార్య యుగమానోత్సవ కార్యక్రమం వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. పట్టణంలోని శ్రీ శివలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటుచేసిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘ సమావేశానికి మహబూబ్ నగర్ జిల్లా నూతన అధ్యక్షులు ముక్తా శ్రీశైలం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జూన్ 16న పాలమూరు వాసవి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఉజ్జయిని, కాశి, శ్రీశైల క్షేత్ర ఆది జగద్గురులు హాజరవుతున్నారని తెలిపారు. నారాయణపేట జిల్లా వీరశైవ సమాజం సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని, గురువుల ఆశీర్వాదం పొందాలని కోరారు. అంతకుముందు వాల్ పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సమాజం సభ్యులు అవుటి రవికుమార్, మల్లికార్జున్, నాగభూషణం, గందే రవికాంత్, రఘుబాబు, అరకంచి రవికుమార్, రాజేష్ కుమార్, సులిగెం సురేష్, శివకుమార్, శ్రవణ్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వేరో విక్టరీ డే.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతి పేట రామగిరి గుట్టపై ఆదివారం స్వేరోస్ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వేరో విక్టరీ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు స్వేరో జెండాతో పాటు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు, చిన్న పిల్లలు గుట్ట పైకి ఎక్కి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను సైతం అధిరోహిస్తామన్నారు, ఈ సందర్భంగా స్వేరో నాయకులు మాట్లాడుతూ 2014 మే 25న మలావత్ పూర్ణ, సాధనాల ఆనంద్ ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన దినమని వారు పేర్కొన్నారు. అవకాశం ఇస్తే ఆకాశమే హద్దుగా దూసుకుపోతామని ప్రపంచానికి చెప్పిన ఘనత మలావత్ పూర్ణ ది అనీ అన్నారు. స్వేరో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల కార్యదర్శిగా ఎన్నో విజయాలను సాధించారన్నారు, లక్షలాదిమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దని అన్నారు. అక్షరం ఆర్థికం ఆరోగ్యం లక్ష్యంగా స్వేరోస్ ఇంటర్నేషనల్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఇతర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్, జిల్లా అధ్యక్షులు బండమీది కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివ శంకర్,జాయింట్ సెక్రెటరీ ధర్మరాజు, మబ్బు రాము, ఆర్గనైజేషన్ సెక్రటరీ శేఖర్ మద్దెల బండ, సోషల్ మీడియా సంపత్ కుమార్, మూర్తి సాగర్, తెల్కపల్లి టౌన్ అధ్యక్షులు పరమేశ్వర్, ఉపాధ్యక్షులు బల్మూరు మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష

**- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ**



**గద్వాల మేజర్ న్యూస్:** గ్రామపాలన అధికారుల రాత పరీక్ష ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు.మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు మొత్తం 81 అభ్యర్థుల్లో 77 మంది హాజరై,4 మంది గైర్హాజరుకాగా,పరీక్ష 95.06% హాజరు శాతంమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లికార్జున్,పరీక్ష నిర్వాహకుడు ఇమ్మానుయేల్,తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి అందజేత....

**- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు....**



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని జంగం రెడ్డిపల్లి తాండ గ్రామానికి చెందిన విజయేంద్ర చావన్ గారి నాయనమ్మ అయిన లక్ష్మమ్మ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం వెళ్లారు. వారి కుటుంబ సభ్యులు జంగం రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయినా బుద్ధి పల్లి రాజారెడ్డి కు తెలుపగా వెంటనే రాజారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తక్షణమే వారికి మెరుగైన వైద్యం అందించాలని 4. లక్షల రూపాయల ఎల్ఓసిని అందజేయడం జరిగింది. ఆర్థిక ఇబ్బందులతో కుట్టుమిట్టాడుతున్న వారికి అత్యవసర పరిస్థితుల్లో ఎల్ఓసిని ఇచ్చి వైద్య పరంగా ఆదుకున్నందుకు ఎమ్మెల్యేకు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుద్ధి పల్లి రాజారెడ్డి కి, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# శాకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** శాఖాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ధ్యానకర్త బంగ్లా ఆంజనేయ రెడ్డి అన్నారు. పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంతో పాటు ఊర్కొండ పేట, ముచ్చర్లపల్లి, తిమ్మనపల్లి, రేవల్లి గ్రామాలలో శాకాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ, అంబేద్కర్, బుద్ధుడి ఆశయం అయిన అహింసో పరమో ధర్మః అన్న సూక్తిని ఆచరించాలని పిలుపునిచ్చారు. ధ్యానం - శాకాహారం రెండు పట్టాలపై మానవుడు జీవన విధానం కొనసాగించాలని ప్రజలకు తెలియజేశారు. ధ్యానం అనేది మనిషికి ఆరోగ్యాన్నిస్తుందని శాఖాహారం మనసు శుద్ధిచేసి మేధోసంపత్తిని పెంచుతుందని అన్నారు. ఆకుకూరలు పప్పు ధాన్యాలు తినడం వల్ల ఆరు గంటలలో జీర్ణం అవుతుందని అన్నారు. మాంసాహారం తినడం వల్ల 72 గంటలు జీర్ణం కాకపోవడంతో శరీరంలో విష రసాయనాలు ఉత్పత్తి అవుతాయని ప్రజలకు శాస్త్రబద్ధంగా వివరించారు. మాంసాహారం ఒక పాపహారం అనే విషయాన్ని గమనించాలని, శాకారం అమృత హారం అని తెలుసుకోవాలని తెలిపారు. జీవహింస మహాపాపం, మాంసాహారం వద్దు శాకాహారమే ముద్దు అని నినాదాలు చేస్తూ ఆయా గ్రామాలలో ప్రజలను చైతన్యపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోమధుసూధన్ రెడ్డి, జంగయ్య, రవీందర్ రెడ్డి, సుగుణ, సుజాత, పద్మ, శైలజ, సత్యనారాయణ రెడ్డి, రవీందర్, శోభ, ఉమామహేశ్వరి, సుభాష్, శ్రీనివాస్ రెడ్డి, ఓమేష్ గౌడ్, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఆదివాసి దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి.

**- ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.**

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు.**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క అచ్చంపేట నియోజక వర్గానికి రానున్న సందర్భంగా దివ్యాంగుల మరియు దళిత ఆదివాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మరియు ఎన్నికల్లో ఇచ్చిన ప్రజలకు హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు వినతులతో స్వాగతం పలకాలని నాగర్ కర్నూలు జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు బిజెపి నేతలకు పిలుపునిచ్చారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ నల్లమల పర్యటనకు విచ్చేస్తున్న గౌరవ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి భారతీయ జనతా పార్టీ పక్షాన, ఇక్కడి ప్రజల పక్షాన, ముఖ్యంగా దళిత ఆదివాసీలు %ఉ% దివ్యంగుల పక్షాన సాదర స్వాగతం నిర్ణయించడం జరిగిందని,ఉప ముఖ్యమంత్రి మీరు ఉప ముఖ్యమంత్రితో పాటు ఆర్థిక మంత్రివర్యులు కూడా, గతంలో పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మి గురించి ప్రస్తావిస్తూ ఏం కావాలన్నా బట్టికి అడగాలని ఎందుకంటే పైసల మంత్రి ఆయననే అన్న మాటలను గుర్తు చేస్తూ పదెండ్లుగా దగాపడ్డ తెలంగాణను దారికి తెస్తాం అని 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోతో మీరూ సైతం రాష్ట్రం మొత్తం పర్యటించారు, ప్రజలను 6 గ్యారేంటీలతో మభ్యపెట్టి గద్దెనెక్కారు, మీ పర్యటన సందర్భంగా గతంలో మీరిచ్చిన హామిలనే గుర్తు చేస్తున్నామన్నారు.మహిళకు ప్రతి నెల 2500 ఇస్తం అని రాష్ట్రంలోని ప్రతి మహిళను నమ్మబలికి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు కనీసం పతకం యొక్క విదివిదానాలు సైతం విడుదల చేయలేదని , భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఈ పథకాన్ని వర్తింపజేయాలి, వెంటనే రాష్ట్రంలోని ప్రతి మహిళకు 17 నెలల బాకిని 42500 రూపాయలను వారి వారి అకౌట్లలలో వేయాలని స్పష్టం చేస్తున్నాం అని, మహిళలకు సంబంధించి మరో హామీని సైతం మరిచిన ఈ ప్రభుత్వానికి మి పర్యటన సందర్భంగా గుర్తు చేస్తూ ఆడబిడ్డ వివాహ సమయంలో కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తాం అన్నారు, వెంటనే ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు వివాహం చేసుకున్న ప్రతి ఆడ బిడ్డకు తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు.మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు 5 లక్షల నగదు అందిస్తాం అని గతంలో హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎంతో మంది జర్నలిస్టులు దురదృష్టవశాత్తూ మరణించారు, వారి కుటుంబాలను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి అదనంగా మరో 5 లక్షలతో మొత్తం 10 లక్షల రూపాయలను ప్రభుత్వం మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెల్లించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వృద్యాప్య పెన్షన్ నీ 2000 లను 4000 చేస్తాం అని దివ్యాంగుల పెన్షన్ 4000 లను 6000 చేస్తాం అని హామీ ఇచ్చారు, రాష్ట్రంలో ఎంతో మంది అమాయక వృద్ధులు, అన్యం పుణ్యం తెలియని దివ్యంగులు మి యొక్క ప్రకటనకోసం ఎదురుచూస్తున్నారు దయచేసి వారి పక్షాన దయతో వ్యవహరించాలి వెంటనే వారి పెన్షన్ నీ పెంచి అందించాలని, ఇందిరమ్మ ఇండ్లపై స్పష్టమైన హామీ ఇవ్వాలి ఇండ్ల కేటాయింపులో పారదర్శకత ప్రదర్శించాలి, కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కాకుండా సామాన్య నిరు పేదలకు, నిడకు నోచుకోని కుటుంబాలకు ఇండ్లను కేటాయించాలని, ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నీ డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మాజీ బిజెపి మండల అధ్యక్షులు గోలి రాజు, బీజేపీ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, బిజెపి ప్రధాన కార్యదర్శి గోలి శివ,అమ్రాబాద్ మండల ఉపాధ్యక్షులు నోముల రాజు గౌడ్,మండల కార్యదర్శి మాధగోని సతీష్ కుమార్ గౌడ్, ముద్దనూరు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి భారతీయుడి గుండె చప్పుడు మన దేశ భవిష్యత్



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ 122 వ ఎపిసోడ్ ను వీక్షించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామంజనేయులు మరియు బిజెపి నాయకులు. జరిగిన మన్ కి బాత్ 122 వ ఎపిసోడ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ మన్నింకిబాత్ కార్యక్రమంలో ఎన్నో ఆసక్తికరమైన విషయాలను తెలుసుకోవడమైనది. పహాల్గామ్ ఉగ్రదాడి తర్వాత ప్రతి భారతీయుడు రక్తం మరుగుతోందని "మన్ కీ బాత్" కార్యక్రమంలో ప్రధాని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్ ,పట్టణ ఉపాధ్యక్షుడు డబ్బిలేటి నరసింహ,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకులు డిల్లీ వాలా క్రిష్ణ, పాండు, గాంజ సాయి,మోహన్ రెడ్డి, నరేష్ గౌడ్ ఉన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక, అపూర్వం



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-1998 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం తిరిగి కలుసుకున్నారు.నాడు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను సత్కరించారు.వృత్తి రీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడినవారు అందరూ 28 ఏళ్ల తర్వాత కలవడంతో వారంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, తాము చదివిన పాఠశాలను, పరిసరాలను చూసి ఆనాటి తమ చదువు, చిలిపి పనుల జ్ఞాపకాల పేజీలు మరోసారి తిరిగేశారు. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల కళాహిక ఆనందం తో, చాలా ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగాయి.

## ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మహిళా మృతి



మదనాపురం మేజర్ న్యూస్ : అల్లిపూర్ గ్రామం సిసి కుంట మండలం కి చెందిన బోయ సీతమ్మ తండ్రి పేరు కురుమన్న వయసు 62 సంవత్సరాల్లో కులం బోయ , వృత్తి కూలి అను ఆమె తన భర్తను వదిలిపెట్టి తన అన్న వద్ద అల్లిపూర్ గ్రామంలో నివాసముంటు కూలి పని చేసుకుని జీవిస్తున్నది తేదీ 23 5 2025 నాడు సాయంత్రం అందాజా ఐదు గంటల సమయంలో పని నిమిత్తము దుప్పల్లి గ్రామంలో ఉన్న తన అక్క వద్దకు నడుచుకుంటూ వెళ్లుతూ మార్గమధ్యలో దుప్పల్లి గ్రామ శివారులో ఉన్న ఉక చెట్టు వాగులో ప్రమాదవశాత్తు పడి చనిపోయినది. మృతురాలికి పిల్లలు లేరు. మృతురాలి అన్న బోయ వెంకటయ్య తండ్రి పేరు కురుమన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది. మృతురాలి శవంను పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించనైనది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక అపూర్వ సమ్మేళనం



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుకున్న విద్యార్థులు బాల్యాన్ని గుర్తుచేసుకున్నరు ఆదివారం రోజు 2000-2001 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కన్నీటితో కారుకున్న చిరునవ్వు పెద్దమందడి జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన 2000-2001 బ్యాచ్ విద్యార్థులు,25 సంవత్సరాల తరువాత ఒక్కచోట చేరి బాల్య స్నేహాన్ని, గురువుల ఆశీర్వాదాన్ని, విద్యార్థి జీవితాన్నే తిరిగి ఆస్వాదించిన అద్వితీయ దృశ్యాన్ని మనం ఈరోజు చూసాం.చిన్ననాటి బెంచీలు, బ్లాక్ బోర్డులు బెల్లు, మోగిన క్లాసురూమ్ ఇవన్నీ కేవలం జ్ఞాపకాలకే పరిమితం కాలేదని, ఇవి మనలో జీవితాంతం నిలిచిపోయే భావోద్వేగాలుగా మిగిలిపోతాయని ఈ కార్యక్రమం చాటి చెప్పింది అప్పుడు చినుకుల్లా మన మీద కురిసిన గురువుల మాటలు, ఈరోజు ఆశీర్వాదాలుగా మన హృదయాలను తడిపాయి.చదువులో మెరిసిన మొదటి 10 మంది విద్యార్థులతో పాటు, మానవందరంలో టాప్ 10 స్థానాలు పొందిన విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించడం ద్వారా, ప్రతిభకు నిజమైన గౌరవం చెల్లించారు. 25 సంవత్సరాల స్నేహ బంధానికి సిల్వర్ జుబ్లీ అనే పేరుతో మన ఊహలకు వెలకట్టే మధురమైన క్షణాలను అందుకున్నారు. గతాన్ని గుర్తు చేసుకుంటూ చాలా మంది విద్యార్థులు కన్నీటిని తుడుచుకుంటూ ఆనంద క్షణాలను గుండెల్లో వేసుకున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9:00 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 6:00 గంటల వరకు ఉత్సాహంగా సాగింది. చివరగా అందరూ ఒకరికొకరు మళ్లీ కలుసుకుంటామనే ఆశతో, హృదయాల నిండా జ్ఞాపకాలను నింపుకుని వెళ్ళారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో సమర్థవంతంగా నిర్వహించిన 2000-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులుపెద్దమందడి వారికి హృదయపూర్వక అభినందనలు.

## చెంచు గిరిజనులు అన్ని రంగాలలో రాణించాలి. - ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్

### - నల్లమల అడవి ప్రాంతంలో చెంచు పెంటలలో అవగాహన సదస్సు



**లింగాల, మేజర్ న్యూస్:** నాగరిక జీవనానికి దూరంగా చెంచు పంటలు, గూడాలలో నివసించే ఆదివాసి చెంచు గిరిజనులు అన్ని రంగాలలో రాణించాలని లింగాల ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నల్లమల అడవి ప్రాంతంలోని అప్పాపూర్,రాంపూర్ పుల్లయ్యపల్లి ,బౌరాపూర్ చెంచుపెంటలను సందర్శించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. చెంచు గిరిజనుల జీవన విధానం స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో వెనకబడి ఉన్న చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని సూచించారు. వెనుకబాటుతనానికి చదువుకోకపోవడమే కారణమని విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని అందుకోసం పిల్లలను చదివించాలన్నారు. పిల్లలను మధ్యలో చదువు నిలిపివేయకుండా ఉన్నత చదువులు చదివించడానికి చొరవ తీసుకోవాలని అన్నారు. చెంచు గిరిజనులు మూడవిశ్వాసాలను, మద్యపానాన్ని విడాలని సూచించారు. బాల్య వివాహాలు నేరమని, వివాహాల వల్ల జరిగే అనార్థాలను వివరించారు. ఆదివాసీలు మద్యానికి ముఖ్యంగా నాటుసారా, కళ్ళు తదితర వాటికి బానిస అవుతున్నారని దానివల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తి శరీరంలో సత్తువ కోల్పోతున్నారని వాపోయారు. మద్యం సేవించడం వల్ల అనారోగ్యానికి గురై చిన్నతనంలోనే మరణిస్తున్నారని గుర్తు చేశారు. మద్యం వల్ల ఎన్నో ఆర్థిక ఇబ్బందులు అనారోగ్య సమస్యలు ఏర్పడి కుటుంబాలు నాశనం అవుతున్నాయని అన్నారు. అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని ప్రాథమిక చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచిస్తూ పలు అంశాలపై అవగాహన కల్పించారు.

## అనుమతుల పేరుతో అక్రమ ఇసుక రవాణా...!

### - సీఎం ఇలాకలోనే దుందుభి వాగు దున్నేస్తున్న వైనం...!

### - పట్టించుకోని అధికారులు.





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వంగూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులోని దుందుభి వాగు నుండి అనుమతుల పేరుతో అధికార పార్టీ నాయకులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులోని ఓ రైతు పంట పొలంలో ఇసుక తరలించేందుకు అనుమతులు తీసుకున్నారని సమాచారం. ఇదే అదునుగా భావించిన అధికార పార్టీ నేతలు మమ్మల్ని ఎవరు అడ్డగిస్తారులే అనే ధీమాతో పక్కనే ఉన్న దుందుభి వాగు ను దున్నేస్తున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయం, దుందుభి వాగు నుండి జెసిబి సహాయంతో అక్రమంగా ఇసుకను తోడుతూ టిప్పర్లలో కల్వకుర్తి కి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు, చీమలదండులా కల్వకుర్తికి టిప్పర్లు వస్తున్న అధికారులకు కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు, ఇదంతా అధికారుల కనుసనల్లోనే జరుగుతుందని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి, సీఎం ఇలాకలోనే అక్రమ ఇసుక రవాణా చేయడంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి, భూగర్భ జలాలు అడుగంటి పోతాయని ఇటీవల జాజాల గ్రామంలోని రైతులు టిప్పర్లను అడ్డగించి నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే, అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతోనే అక్రమ ఇసుక రవాణా పేట్రేగిపోతుందని తెలుస్తుంది, ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకోని అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ప్రజల కోరుతున్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం

### - బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి





**మల్దకల్ మెజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఆదివారం చర్ల గార్లపాడు గ్రామం లో మండలం బీజేపీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేద్రం లో మోడీ నాయకత్వం లో భారత్ శరవేగంగా దూసుకెలుతుందని పటిష్ట భద్రత, గ్రామపంచాయతీలు, మునిసిపల్ లు,మండలాలు, జిల్లా లు అన్ని రంగాలకు ప్రధాని మోడీ భారీగా నిధులు ఇచ్చి శరవేగంగా అభివృద్ధి కి బీజం పడినది. అదేవిదంగా జిల్లా లో పాలమూరు ఎంపీ, బీజేపీ జాతీయ ఉప అధ్యక్షురాలు డీకే అరుణ నాయకత్వం లో స్థానిక ఎన్నిక లలో భారీవిజయం తథ్యం అని అన్నారు. అనంతరం ప్రధాని మోడీజీ నిర్వహిస్తున్న మన్ కి బాత్ చూసి మేకిన్ ఇండియా స్వచ్ఛ భారత్, యోగ, డ్రోన్ స్ప్రే, పేపర్ రీసైకిల్, తదితర విషయాలు గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో రెడ్డెప్ప, రంగస్వామి, శివప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, శ్రీను, లక్ష్మణ్ గౌడ్, బలరాముడు, వసంత్, తాటికుంట నర్సింహా, లక్ష్మణ్, లోకరాజ్, విజయ్ గౌడ్, నాగరాజు, భాస్కర్ గౌడ్, డబ్బా రామన్ గౌడ్, లడ్డు రాముడు, శివ కుమార్, వీరేష్ గౌడ్, ఆనంద్ గౌడ్, అరవింద్, నాగరాజు గౌడ్, అభినందన్ గౌడ్, రామకృష్ణ, భాగ్యమ్మ, కవిత పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణ కేంద్రం లో

### అధ్యక్షులు శరత్ బాబు ,మండల అధ్యక్షులు ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా ర్యాలీ నిర్వహణ





**అలంపూర్ మేజర్ న్యూస్ :** జమ్ము కాశ్మీర్లో పహల్గాం ప్రాంతంలో జరిగినటువంటి ఉగ్రదాన్ని నిరసిస్తూ భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర కు సంఘీభావంగా భారత సైనికులకు మద్దతుగా ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని భారతదేశం సత్తా ప్రపంచ దేశాలకు తెలిసిందని అలాగే భారతదేశం మీద సార్వభౌమత్వం మొత్తం మీద దాడి చేస్తే పాకిస్తాన్ లాంటి దేశాలు భారతదేశం మీద దాడి చేస్తూ మతకల్లోలం సృష్టించాలనేటువంటి ప్రయత్నంలో భాగంగా ఈరోజు దాడికి ప్రతికారంగా మన దేశ సైనికులు పాకిస్థాన్ మీద యుద్ధం చేస్తూ ఉగ్రవాద స్థావరాలు నాశనం చేస్తూ పాకిస్తాన్ మీద విజయం సాధించడం జరిగింది కావున భారత సైనికులకు మద్దతుగా ఆపరేషన్ సింధూరకు సంఘీభావంగా అల్లంపూర్ పట్టణ కేంద్రంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ పోటీ చేసిన అభ్యర్థి రాజగోపాల్ ,రాష్ట్ర కౌన్సిల్

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. లబ్ధిదారులకు 90000 వేల విలువగల చెక్కులను పార్టీ నాయకులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మందడి కృష్ణ, సీనియర్ నాయకులు గొల్ల రామస్వామి, బాలకృష్ణ, బాలు, వంశీ గౌడ్, తిరుపలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25 సం.ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని కోటకొండ గ్రామంలోని గల జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో చదివిన 1999బి2000 సంవత్సరం చదివిన పూర్వ విద్యార్థులు దాదాపుగా 25 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులు కష్టాసుఖాలు బాధలు ఒకరికొకరు పంచుకున్నారు. అలాగే వారికి విద్యార్థులు నేర్పిన గురువులను కూడా పిలిపించుకొని సన్మానం చేశారు . వారి నుంచి కొందరు మిత్రులు అకాల మరణం చెందిన వారి కుటుంబాలకు ఆర్థికంగా సహాయం అందించారు. సి నారాయణ అనే స్నేహితుడు కుటుంబానికి 50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇకమీదట కూడా మా స్నేహితు స్నేహం ఇలాగే కొనసాగుతూ ఉంటుందని అన్నారు. ఎవరికి ఈ కష్టం వచ్చినా మందిరం తోడుగా ఉంటామని కష్టసుఖాలను పంచుకున్నారు. దాదాపుగా 40 మంది స్నేహితులు పాల్గొన్నారు. ఇంతటి పెద్దటి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించిన జగదీష్ ఆంజనేయులుకు స్నేహితులందరూ అభినందనలు తెలియజేశారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్న ఎంపీ అరుణ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** దన్వాడ మండలం కొండాపూర్ లో పాలమూరు ఎంపి డి కే అరుణ ఆదివారం పలు ఆధ్యాత్మిక కార్యమాలలో పాల్గొన్నారు. కొండాపూర్ గ్రామంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని స్థానిక బిజెపి నేతలతో కలిసి ఎంపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రస్థాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఎంపికి ఆలయ మర్యాదల ప్రకారం అర్చకులు సాధార స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ,కే. రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పలుకార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన ఫోటో గ్రాఫర్ స్టిల్ రాజు కుమార్తె హాఫ్ శారీ ఫంక్షన్ కు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే హరిజనవాడలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి ఆశీర్వాదం తీసుకున్నారు పేరపల్ల గ్రామంలో జరిగిన బాలరాజు-లక్ష్మి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో శుక్రవారం రోజు ఆయనతో పాటు ఫౌండేషన్ సభ్యులు, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** నవాబుపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల2001-02విద్యా సంవత్సరానికి చెందిన10వ,తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.24ఏళ్లు పూర్తి కావడంతో,ఈకార్యక్రమాన్ని వారి గురువులైన అనంతప్ప, శ్రీనివాసులు, రేణుక, రాజేశ్వరితో కలిసి వైభవంగా నిర్వహించారు.పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని, ఆనందోత్సవాలలో తేలిపోయారు, ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చిర్ప సత్యనారాయణ,దేవని ఆనంద్, భాస్కర్ నాయక్, రాజు, మచ్చేందర్, నాగరాజు, శ్రీను, వెంకటేష్, రామస్వామి, సువర్ణ వారి స్నేహితులు(2001-02విద్యా సంవత్సరానికి చెందిన)వారు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా గ్రామ పాలన అధికారి పరీక్ష

**- మొత్తం119 మంది అభ్యర్థులకు గాను 112 మంది హాజరు,**








**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... నాగర్ కర్నూలు పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో గ్రామ పాలన అధికారి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రామ పాలన అధికారి పరీక్షకు 119 పరీక్ష రాయాల్సి ఉండగా 112 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, తదితర మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు. పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రత ఏర్పాటు చేశారని తెలిపారు. మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా గ్రామ పరిపాలన అధికారి పరీక్ష పగడ్బందీగా నిర్వహించినట్టు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్ష ముగిసిందని తెలిపారు. లో గ్రామ పాలన అధికారి పరీక్ష, మొత్తం119 మంది అభ్యర్థులకు గాను 112 మంది హాజరు, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... నాగర్ కర్నూలు పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో గ్రామ పాలన అధికారి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించినట్టు తెలిపారు. బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రామ పాలన అధికారి పరీక్షకు 119 పరీక్ష రాయాల్సి ఉండగా 112 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీరు, తదితర మౌలిక వసతులను సమకూర్చినట్లు వివరించారు. పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రత ఏర్పాటు చేశారని తెలిపారు. మాల్ ప్రాక్టీస్ కి తావు లేకుండా గ్రామ పరిపాలన అధికారి పరీక్ష పగడ్బందీగా నిర్వహించినట్టు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్ష ముగిసిందని తెలిపారు.

## సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దు

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని నారాయణపేటజిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్,ట్విట్టర్ , ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారుజిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని చూచించారు.

## చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవదశాలలను మూసివేయాలి..!!

**- వీహెచ్ పీ ఆధ్వర్యంలో ఎస్ఐకి వినతి...**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** గోరక్ష చట్టాలు అమలు చేయాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నారాయణపేట జిల్లా వారి ఆధ్వర్యంలో నారాయణపేట ఎస్ఐ అందే వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విహెచ్ పి నాయకులు మాట్లాడుతూ అక్రమంలో ఉన్న గోచార భూములను విముక్తి చేయాలన్నారు. గుర్తింపు పొందిన గోశాలలకు నిధులు కేటాయించాలన్నారు. ప్రతి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోశాలలను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాలలో గోవులను పెంచాలనీ కోరారు. బక్రీద్ సందర్భంగా గోరక్షకులు ఆవులను పట్టుకొని పోలీసులకు తెలియజేసే విధంగా గోరక్షకులకు గుర్తింపు పత్రాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ప్రధాన నగరాలు పట్టణాల శివారులలో ప్రత్యేకంగా పోలీస్ చెక్పోస్టులను ఏర్పాటు చేసి అక్రమంగా తరలించబడుతున్న గోసంతతిని రక్షించడమే కాకుండా రవాణా కొరకు ఉపయోగిస్తున్న ట్రక్కులను స్విచ్ చేసి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో విహెచ్ పీ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, జిల్లా సంయోజక, వడ్ల శ్రావణ్ కుమార్, విజయ్, సందీప్, గోరక్ష ప్రముఖ అనిల్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

**- వనపర్తి జిల్లా బీసీ పొలిటికల్ ఉపాధ్యక్షులు గూడూషా**

**- మదనపూర్ మండల బిసి పొలిటికల్ అధ్యక్షులు బి,మహేందర్ నాయుడు**



మదనాపురం మేజర్ న్యూస్ : వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన "జనభేరి" బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి మదనాపురం మండల%శీ% అధ్యక్షుడు బి,మహేందర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మదనాపురం మండల కేంద్రంలో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని,ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు. అదేవిధంగా సమగ్ర కుల గణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి మరియు జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వనపర్తి జిల్లా అధ్యక్షులు గూడుష, కొత్తకోట మండల అధ్యక్షులు,అంజన్న యాదవ్, మదనపూర్ మండల కన్వీనర్ నరసింహ యాదవ్, రాజ వర్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాన్ కి బాత్ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ఆదివారం బిజెపి అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన మాన్ కి బాత్ కార్యక్రమాన్ని తిలకరించారు. మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అన్ని కులాల వారికి యువకులకు వృద్ధులకు మహిళలకు అన్ని రంగాల ఆదుకోవడం కోసం అనేక పథకాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాగురావ్ నామోజీ.రతంగ్ పాండు రెడ్డి. జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్. మండల అధ్యక్షుడు వేణుగోపాల్. ఉపాధ్యక్షులు రమేష్.శెట్టి మహేందర్. తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి 2000-2001 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి2000-2001 వ సంవత్సర పూర్వ విద్యార్థులు సూర్య చంద్ర ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నిరుపేద ప్రజల ఆర్థిక సోమత లేక ఆస్పత్రిలో బాధితులకు రక్తం కావలసి వస్తే కొనలేక చాలామంది నిరుపేద ప్రజలు మృతి చెందుతున్నారని అటువంటి వారి కోసం మా పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ మంచి కార్యక్రమాన్ని చేపట్టమని తెలిపారు. ప్రతి ఒక్క రక్త దానం చేసి ప్రజల నిరుపేద ప్రాణాలు కాపాడిన వాళ్ళవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్.టెన్షన్ రఘు. రాఘవేందర్. భాస్కర్ రెడ్డి. కరీం. అంజి. ఆర్మీ తిరుపతయ్య తదితరుల విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి. అధునాతన బోధనా పద్ధతులలో విద్యార్థులకు బోధించడానికి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని రకాల హంగులతో వసతులతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసిన సందర్భంగా,ఉపాధ్యాయులకు బోధనలో కొత్త పద్ధతులను ప్రమాణాలను పెంచడానికి,మండలంలోని సెకండరీ గ్రేడ్ టీచర్లకు తెలంగాణ సమగ్ర శిక్ష,విద్యా శాఖ ఆధ్వర్యంలో ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని డిజిటల్ తరగతుల రూపంలో ఏర్పాటు చేశారు.ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్న వడ్డెమాన్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న వడ్డేమాన్ గ్రామానికి చెందిన బోయ భీమన్న (50) వ్యవసాయ రైతు ఆదివారం మధ్యాహ్నం భీమన్న పొయ్యిల కట్టెలు తీసుకురావడానికి జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలోని మన్నెవాగు పరిసర ప్రాంతాల్లోని పొలాలలోకి వెళ్లారు.అక్కడ కట్టెలు తీస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు భీమన్న చెయ్యికి తగలడంతో షాక్ కు గురై బోయ భీమన్న అక్కడక్కడ మృతి చెందాడు.అనంతరం చుట్టుపక్కల వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి 108 అంబులెన్సులో తరలించారు. మృతుని భార్య చిట్టెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపారు.మృతునికి ఇద్దరు భార్యలు, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# క్రీడలు శరీర దారుఢ్యానికి దోహదం: రాజ్ కుమార్ రెడ్డి

### - విజేతకు రూ.15వేలను అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** క్రీడలు శరీర దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. దామరగిద్ద మండలం పరిధిలోని వత్తుగుండ్ల గ్రామంలో క్రికెట్ ట్రోఫీ వత్తుగుండ్ల సీజన్-4 ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.15వేలను అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులకు చేయూతనిచ్చేందుకు తమ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు ట్రోఫీలను అందజేశారు. అంతకుముందు నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు వినయ్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, శివరాజ్, మన్నె గోపాల్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వెంకటరావు, అశోక్, చామకూర నగేష్, వై.సంతోష్, క్రీడాకారులు, యువకులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

### - కే ఎస్ జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని బి కే ఎస్ జిల్లా కార్యదర్శి అనంత రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం దామరగిద్ద మండల పరిధిలోని గత్ప గ్రామంలో భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు సాగుకు సంసిద్ధం అవుతున్న సందర్భంగా కరెంటు సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. ఇప్పటి వరకు చాలామంది రైతులకు రైతు భరోసా డబ్బులు జమగాలేదనీ, అలాగే చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదనీ అన్నారు.ఈ సమస్యలపై చర్చించి తీర్మానించారు. ఈసమావేశంలో భారతీయ కిసాన్ సంఘం జిల్లా సహకార్య దర్శి ప్రభు మీస్కిన్, గత్ప గ్రామా అధ్యక్షులు నర్సప్ప, బి కే ఎస్ సభ్యులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# యుగమానోత్సవం గోడ పత్రిక విడుదల



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతోత్సవాన్ని పురస్కరించుకొని మహబూ బ్ నగర్ పట్టణంలో నిర్వహి స్తున్న శ్రీ ఆది జగద్గురు పంచాచార్య యుగమా నోత్సవ కార్యక్రమం గోడ పత్రికను ఆదివారం విడుదల చేశారు. పట్టణంలోని శ్రీ శివలింగేశ్వర స్వామి దేవాలయంలో సాయంత్రం ఏర్పాటుచేసిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘ సమావేశానికి మహబూబ్ నగర్ జిల్లా నూతన అధ్యక్షులు ముక్తా శ్రీశైలం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జూన్ 16న పాలమూరు వాసవి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఉజ్జయిని, కాశి, శ్రీశైల క్షేత్ర ఆది జగద్గురులు హాజరవుతున్నారని తెలిపారు. నారాయణపేట జిల్లా వీరశైవ సమాజం సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని, గురువుల ఆశీర్వాదం పొందాలని కోరారు. అంతకుముందు గోడ పత్రికను, కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సమాజం సభ్యులు అవుటి రవికుమార్, మల్లికార్జున్, నాగభూషణం, గందే రవికాంత్, లిఖి రఘుబాబు, అర్కచి రవికుమార్, రాజేష్ కుమార్, సురేష్, శివకుమార్, శ్రవణ్ పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న పందుల గుంపు

### - పందులను గాలికి వదిలేసిన పెంపకం దారులు...





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని పలు కాలనీలో పందులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఇల్లలోకి చేరుకుంటున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రధానంగా సింగర్ బేస్ బ్రహ్మణవాడి బహార్ పేట్ పరిమళ నగర్ మొసట్ లోని కాలనీ వాసులు పందుల నుండి ఎదుర్కొంటున్న సమస్యలపై ఆవేదన వ్యక్తం చేస్తూ పందులు గుంపులు గుంపులుగా మురుగు నీటి కుంటల్లో మోరీలలో దొర్లుతూ అదే కంపుతో ఇళ్ల మధ్యల తిరుగుతున్నాయంటూ బాధను వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు పందుల పైన విచ్చలవిడిగా వదిలేసిన వాటి యజమానుల పైన తక్ష చర్యలు చేపట్టి వాటి కట్టడి చేయాలన్నారు. కాలనీలో పందుల సంచారం అధికంగా ఉంటుంది బీసీ కాలనీ అశోక్ నగర్ కాలనీలో నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో పందులు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. మురుగునీటి కాలువలను ఆవాసాలుగా చేసుకుని వాటిల్లో తిష్ఠ వేస్తున్నాయి. రాత్రి సమయంలో రహదారులపై పందులు సైరవిహారం చేస్తున్నాయి. పందుల నియంత్రణకు అధికారులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా వీటి సంచారం మాత్రం తగ్గడంలేదు పందులను కుట్టిన దోమలు, అనంతరం మనుషులను కుడితే మెదడు వాపు వ్యాధిబారిన పడే ప్రమాదం ఉందని తాత్కాలిక కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - 26 ఏళ్ల పూర్వ విద్యార్థుల కలయిక



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరం పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం మండల కేంద్రంలోని సాందీప అప్పర్ ప్రైమరీ స్కూల్ లో నిర్వహించారు ఈ సందర్భంగా ఆనాటి విద్యాను నేర్పించిన గురువులు ప్రిన్సిపాల్ యస్ గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు దశరథం ,చిలాల్, అజియోద్దిన్, మార్కండేయ, జగదీష్,కట్ట గిరిజా శర్మ స్వరూప రాణి, వెంకటేశ్వర్,సోలామాన్ మనోహర్,లను పూర్వ విద్యార్థులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు అదేవిధంగా మెమొంటోలు అందజేశారు అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు విద్యార్థిని విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలు గుర్తు చేసుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనమును సంతోషంగా జరుపుకున్నారు.

# పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి కొండంత అండ

- టిపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్
- దేవర యాంజాల్‌కు చెందిన లబ్ధిదారునికి రూ.43,000 సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**షామీర్ పేట,మేజర్ న్యూస్ (మే,25):**
మేడ్చల్ నియోజకవర్గంలోని తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌కు చెందిన తలగామ రాజ్ కుమార్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.43,000 చెక్కును ఆదివారం టిపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ లబ్ధిదారునికి అందజేశారు.
ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, "సీఎం సహాయనిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తోంది. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ కార్పొరేట్ స్థాయి వైద్యం అందేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చర్యలు చేపట్టబడుతున్నాయి. మెరుగైన వైద్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్వోసీలు అందజేస్తోంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యుడు, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పేందం లక్ష్మీ నారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, నాయకులు తలగామ దర్శన్, యన్‌యస్‌యుఐ నాయకులు పేందం మణితేజ పాల్గొన్నారు. లబ్ధిదారుడు తలగామ రాజ్ కుమార్, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టిపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, జైపాల్ రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.


లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ని అందజేస్తున్న వజ్రేష్ యాదవ్..

# జిలుగ, జనుము విత్తనాల పంపిణీ ప్రారంభం

- కీసర పిఏసీఎస్ సొసైటీ ద్వారా 50 శాతం సబ్సిడీపై లభ్యం
- మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత

**కీసర,మేజర్ న్యూస్ (మే 25):** కీసర మండల రైతులకు ఊరట కలిగించే విషయం. మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఖరీఫ్ పంటల సాగుకు ఉపయోగించే జిలుగ-35 కింటాళ్లు మరియు జనుము-40 కింటాళ్లు విత్తనాలు అందుబాటులోకి వచ్చాయని మండల వ్యవసాయ అధికారిణి వి. మాధవి లత తెలిపారు. ఈ విత్తనాలు రైతులకు 50 శాతం సబ్సిడీతో సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు.
**విత్తనాల ధరలు ఈ విధంగా ఉన్నాయి:**
**జిలుగ - ఒక్క బ్యాగ్ (30 కేజీలు): రూ.2137.50**
**జనుము - ఒక్క బ్యాగ్ (40 కేజీలు): రూ.2510.00**


ఏవో మాధవి లత

రైతులు తమ పొలాల విస్తీర్ణాన్ని బట్టి హెక్టారు కు ఒక్క బ్యాగ్ (2 ఎకరాల 20 గుంటలకు) చొప్పున విత్తనాలు వినియోగించవలసి ఉంటుందని చెప్పారు. విత్తనాల నిల్వ పరిపూర్ణంగా ఉందని, అవసరమైన వారు ముందుగానే సంప్రదించి పొందవచ్చని పేర్కొన్నారు. "రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఖరీఫ్ పంటలలో అధిక దిగుబడులు సాధించాలి" అని మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత సూచించారు.

# మనోహర్‌రెడ్డి సహకారంతో ... దారుణివాగుతండాల్లో తాగునీటి సమస్య పరిష్కారం

– తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు

**పెద్దేముల్ , మేజర్‌న్యూస్( మే 25):**
పెద్దేముల్ మండల దారుణివాగుతండాల్లో గత కొంత కాలం నుండి గిరిజనులు తాగునీటి కోసం అల్లాడుతున్న విషయాన్ని తాండూరు స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికి పిర్యాదు చేయడంతో వెంటనే ఎమ్మెల్యే స్పందించి బోరు మంజురు చేయడం జరిగిందని తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక న ర్సిములు తెలియచేశారు. దీంతో అదివారం దారుణివాగుతండాల్లో ఎమ్మెల్యే సహకారంతో బోరు వేయించడం జరిగిందని గ్రామస్థులు తెలియచేశారు. మూడు ఇంచుల నీరు వచ్చిందని, ఇక నీటి సమస్య కొరత తీరుతుందని గ్రామ మాజీ సర్పంచ్ మాణ్యానాయక్ తెలియచేశారు. గతంలో తాగునీటి విషయాన్ని పలు మార్లు పాలకులకు పిర్యాదు చేసిన లాభం లేదని, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అడిగిన వెంటనే మంజురు చేయడం జరిగిందన్నారు. దీంతో ఎమ్మెల్యేకు తండా వాసులు కృతజ్ఞతలు తెలియచేశారు. నీటి కోరత ఉన్న విషయాన్ని చెప్పడం, ఎమ్మెల్యే స్పందించి బోరు వేయడంతో ఎమ్మెల్యేకు ఎప్పుడు రుణపడి ఉంటామని తండా వాసులుల తెలియచేశారు. వారితో పాటు మాజీ సర్పంచ్ మాణ్యానాయక్, మండల యూత్ ప్రసిడెంట్ మహేష్, జైరాంతండా గ్రామ కమిటి అధ్యక్షుడు పరుషరాం నాయక్, గ్రామస్థులు సురేష్, ధారాసింగ్, మేహన్‌సింగ్, పూర్యానాయక్, రవిందర్, మోహన్ నరేష్, శివరాజ్,గోపాల్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న దాదాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్యను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి

**దోమ, మేజర్ న్యూస్ (మే 25)**
గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న దాదాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య ఆరోగ్య పరిస్థితి బాగు లేకపోవడంతో విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దోమ మండల్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గురుచరణ్ గౌడ్,దోమ మాజీ పిఎసి ఎస్ చైర్మన్ డి.ప్రభాకర్ రెడ్డి, దోమ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, దాదాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రమేష్, ముదిరాజ్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత..



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 25)**
నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని ముజాహిద్ పూర్ మాజీ సర్పంచ్ లక్ష్మి ఆనంద్ అన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన కిన్నెరి రాములమ్మ మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏ పదవిలో ఉన్న లేకున్నా పేద ప్రజలకు అండగా ఉంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెంటయ్య, తదితరులు ఉన్నారు.

# మాన్ కీ బాత్ కార్యక్రమానికి వీక్షించిన బిజెపి నాయకులు


మాన్ కీ బాత్ కార్యక్రమానికి వీక్షించిన బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 25)**
కుల్కచర్ల మండల పరిధిలోని అంతారంలో 117 బూత్ అధ్యక్షుడు మొగులయ్య నివాసంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి నెల చివరి ఆదివారం రోజున నిర్వహించే మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి పెరమాల వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు కొండ ఆంజనేయులు, బిజెపి నాయకులు వెంకటేష్, హన్మంతు, గోపాల్, జోగు హన్మయ్య, మహిపాల్ రెడ్డి, అశోక్, అంజిలయ్య, శ్రీకాంత్, మల్లేష్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి




**దోమ, మేజర్ న్యూస్ (మే 25)**
దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామమాజీ ఎంపిటిసి రాములు మాతృమూర్తి లక్ష్మమ్మ (70) అనారోగ్యంతో మరణించడం జరిగింది. మరణించిన విషయం తెలుసుకొన్న దోమ మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, పిఏసీఎస్ చేర్మెన్ దాతన్నగారి ప్రభాకర్ రెడ్డి,దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ పార్థివా దేహానికి నీవాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులతో కలిసి ఓదార్చారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి, పవన్ యాదవ్, డప్పు రమేష్,శ్రీనివాస్, షేర్ ఖాన్,అనంతయ్య,మోహిన్ పాషా, బాలరాజ్, నరేందర్, నరేష్,శ్రీనివాస్,మల్లేషం,నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
26 మే 2025

## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో చైతన్య హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఆదివారం నిర్వహించిన గ్రామ పాలన అధికారి పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, హాజరు వివరాలు తెలుసుకున్నారు. గ్రామ పాలన అధికారి పరీక్షకు 152 మంది కి గాను 140 మంది అభ్యర్థులు హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అర్.డి.ఓ నవీన్,పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మహమ్మద్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ రాజీవ్ యువ వికాసం. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ వివో వికాసం పథకం వర్తింపజేయడం జరుగుతుందని, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకంపై నిరుద్యోగ యువత ఎంపిక విధివిధానాలపై మండల ముఖ్య నాయకుల తో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఆరోలైన ప్రతి ఒక్కరికి రాజీవ్ యువ వికాస పథకం వర్తింపజేయాలని వారికి సూచించారు.

## చిరుత దాడిలో మేక మృతి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రం సమీపంలో ఉన్న పింజరిగుట్ట దగ్గర ఉన్న పారు పల్లి కృష్ణయ్య మేకల కొట్టంలో ఆదివారం తెల్లవారుజామున చిరుత పులి మేక పై దాడి చేయడంతో అక్కడికక్కడనే మేక మృతి చెందింది. మృతి చెందిన మేక విలువ పదివేల రూపాయలు ఉంటుందని మేకల యజమాని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా ఫారెస్ట్ అధికారులు కృషి చేయాలని మాజీ సర్పంచ్ కృష్ణయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్ కోరారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఇప్పటూరు గ్రామ మాజీ సర్పంచ్ గౌసియా అబ్దుల్లా తండ్రి మహమ్మద్ సిరాజుద్దీన్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం మాజీమంత్రి డా.సి.లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ లు ఇప్పటూర్ కి చేరుకొని మహమ్మద్ సిరాజుద్దీన్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి,మండల సింగిల్ విండో చైర్మన్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు,మాజీ జడ్పీటీసీ రవీందర్ రెడ్డి,మాజీ యంపిపిలు అనంతయ్య,కర్రోళ్ల శ్రీనివాస్,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్,నాగి రెడ్డి,గండు చెన్నయ్య,మాజీ సర్పంచులు లక్ష్మి కృష్ణ గౌడ్,అబ్దుల్ ఆలీ,తహేర్,నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 జాబర్ ను సన్మానించిన రాజుల ఆశిరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామ మాజీ ఎంపీటీసీ మారుతి గౌడ్ కుమారుడు దయాకర్ గౌడ్ కి గ్రూప్ 2 లో జాబు వచ్చిన సందర్భంగా వారిని రాజుల ఆశిరెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజుల ఆశిరెడ్డి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## బాదేపల్లి పాత బజార్, నేతాజీ చౌరస్తాలకు రోడ్డు ఉండాల్సిందే

- బాదేపల్లి ప్రజల కోసమే ప్లై ఓవర్ లో మార్పులు
- రెండు జంక్షన్స్ ఉండాల్సిందే అందుకు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి
- మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి



మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి



బాదేపల్లి పాతబస్తాండ్ రోడ్డు పై ఏర్పాటు చేసిన బట్టర్ ఫ్లై లైట్ లు.

**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణంలో నిర్మిస్తున్న జాతీయ రహదారి 167 లో భాగంగా సిగ్నల్ గడ్డ దగ్గర అధికారులు నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ లకు ఆనుకొని కొని రెండు జంక్షన్లు ఇప్పటి లాగే ఉండాలని అధికారాలతో మాట్లాడినట్లు మాజీ మంత్రి , మాజీ ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి అన్నారు. గతంలో జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా పట్టణంలో వేస్తున్న ఫ్లై ఓవర్ డిజైన్ ప్రజలకు ఇబ్బంది కారంగా ఉండేదని పేర్కొన్నారు. అలా అయితే బాదేపల్లి పట్టణ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని డిజైన్ లో మార్పు చేసి ఫ్లై ఓవర్ కిందకి వచ్చేటట్లు అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు నేషనల్ హైవే అధికారులతో మాట్లాడినప్పుడు రెండు జంక్షన్లు ఉంటాయని చెప్పినట్లు పేర్కొన్నారు. రోడ్డు పనులు నడుస్తున్న సమయంలోనే ఎన్నికలు రావడం ఎన్నికల పనులలో మునిగిపోవడంతో పట్టించుకునేందుకు వీల్లేకుండా పోయిందన్నారు. గతంలో అధికారులు ఎప్పుడూ కూడా ఇక్కడ అంబేద్కర్ చౌరస్తా పోతుందని తన దృష్టికి తీసుకురాలేదని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు పనుల పై తనకు సమాచారం లేదన్నారు. తన హయంలో పాత బజార్ అభివృద్ధి కోసం రోడ్డు వెడల్పు చేసి బట్టర్ ఫ్లై లైట్ లు, హనుమాన్ దేవాలయం దగ్గర పేదల కోసం మినీ ఫంక్షన్ హాల్ నిర్మించమని, ప్రభుత్వం ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను పాత బజార్ హరిజన వాడలో ఒక్కొకరికి ఇండిపెండెంట్ ఇండ్లను నిర్మించామని అన్నారు. ఇదే కాక రంగ నాయకుల గుట్ట అభివృద్ధి కోసం సీసీ రోడ్డు వేయడం తో పాటు గుట్ట పై స్వామి వారి నామాలు పెట్టించానని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి చేశానని ఇప్పుడు కొందరు కావాలనే బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైన ఫ్లై ఓవర్ దగ్గర అంబేద్కర్ చౌరస్తా ఏర్పాటు చేసే విధంగా అందరం కలసి కృషి చేదమని ఇందులో రాజకీయాలు ఏం లేవని కేవలం పాత బజార్ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసమేనని స్పష్టం చేశారు.



బాదేపల్లి అంబేద్కర్ చౌరస్తా.



జడ్చర్ల లో జాతీయ రహదారి పనులు చేస్తున్న దృశ్యం.

## రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు

- వ్యవసాయ విస్తరణ అధికారి రవి



**లింగాల, మేజర్ న్యూస్:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం అయినటువంటి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన నమోదు ప్రక్రియ లింగాలలో ముమ్మరంగా సాగుతున్నదని వ్యవసాయ విస్తరణ అధికారి రవి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయశాఖకు అందించాలని సూచించారు. తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు నెంబరు అదేవిధంగా ఆధార్ కార్డుకు జత చేసినటువంటి మొబైల్ ఫోన్ నెంబరు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ మొబైల్ నెంబర్ కు మూడు ఓటిపిలు రావడం జరుగుతుందన్నారు. ఈ వివరాలను వ్యవసాయ విస్తీర్ణాధికారికి అందించినట్లయితే 11 అంకెలతో కూడినటువంటి రైతు విశిష్ట సంఖ్య జారీ చేయబడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా రైతుల కోసం చేపట్టేటువంటి వివిధ సంక్షేమ పథకాల్లో అమలులో పారదర్శకంగా ఉండడానికి ఈ విశిష్ట సంఖ్య ఎంతో కీలకం కానుంది కావున రైతులు తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట సంఖ్యను పొందడానికి పైన పేర్కొన్నటువంటి వివరాలు అందజేయాలని తెలిపారు ఈ విశిష్ట సంఖ్య కేవలం కేంద్ర ప్రభుత్వం చేపట్టేటువంటి సంక్షేమ పథకాలకు మాత్రమే ఉపయోగపగపడుతుందని గుర్తుచేశారు.ముఖ్యంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన వంటి పథకాల అమలులో ఈ విశిష్ట సంఖ్య తప్పనిసరిగా అవసరం అన్నారు.ముఖ్యంగా వచ్చే 20 వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులు విడుదల కావాలంటే ఈ 11 సంఖ్యల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి అన్నారు. లింగాల అవుసలి కుంట, కొత్త కుంటపల్లి గ్రామాలకు చెందిన రైతులు రవి ఏఈఓ 6305953 805 కు సంప్రదించి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేయించుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సొంతింటి కల సాకారమే లక్ష్యం





**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండలం గార్లపహాడ్ గేట్ దగ్గర ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు,పేదవాడి సొంతింటి కల సాకారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డిఅన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇండ్ల జాబితా సిద్ధమవుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాస్ పథకం ఏర్పాటు చేసిందన్నారు ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి యువకునికి రుణాలు అందించి ఉపాధి కల్పిస్తామన్నారు. అంతకుముందు మండలంలో ఉన్న కేశవపూర్ గ్రామపంచాయతీ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్ తల్లి అకాల మరణం చెందడంతో కుంభం శివకుమార్ రెడ్డి అంత్యక్రియలకు హాజరై నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జి. రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల మొగులయ్య, కమల్ పూర్ నరేష్ గౌడ్ , రాము నాయక్ ,మహమ్మద్, నరేష్, రామస్వామి, యూనుస్అలీ, యాదయ్య, మడుగు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా :
పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం, ఏదుల, కొత్తకోట రూరల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112